మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 12.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 48 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

సోమవారం, సూర్యోదయం: 5-58, సూర్యాస్తమయం: 6-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి ఉదయం 7-55 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: స్వాతి ఉదయం 8-33 వరకు, తదుపరి విశాఖ. వర్జ్యం: పగలు 2-40 నుంచి సాయంత్రం 4-25 వరకు. రాహుకాలం: ఉదయం 7-34 నుంచి ఉదయం 9-10 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-46 నుంచి పగలు 1-37 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-18 నుంచి సాయంత్రం 4-09 వరకు. అమృతకాలం: రాత్రి 1-08 నుంచి రాత్రి 2-52 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



- బంగ్లాదేశ్ అల్లర్ల వెనుక అమెరికా: హసీనా
- 109 రకాల కొత్త వంగడాల ఆవిష్కరణ
- చైనాలో కొత్త వృత్తి.. నిద్రపుచ్చే స్లీప్ మేకర్స్
- ఫోన్ బానిసత్వాన్ని దూరం చేసే చాస్టిటీబెల్ట్
- ఎక్కువగా పళ్లూడిపోతే గుండెజబ్బులు

..లోపలి పేజీల్లో


నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# గురుకులంలో గురువులేరి?

**ఒక్క కొడంగల్‌లోనే 22 పోస్టులు ఖాళీ**



- ఇదీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ పరిస్థితి
- ఉప్పల్ ఇంటర్ గురుకులంలో విద్యార్థులే లేరు
- అయినా అన్ని సబ్జెక్టులకు లెక్చరర్ల నియామకం
- 'సంక్షేమం'లో ఇష్టారాజ్యంగా సర్కారు బదిలీలు
- ట్రాన్స్‌ఫర్ చేసినట్టే చేసి ఆ వెంటనే రిటెన్షన్లు
- అస్తవ్యస్త నిర్ణయాలతో చదువులపై తీవ్ర ప్రభావం

*ఎస్సీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖలు, వాటి పరిధిలోని గురుకులాల్లో ఇటీవల చేపట్టిన బదిలీలు, ప్రమోషన్లపై తీవ్రస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.*

*బదిలీలు, ప్రమోషన్ల కోసం రూపొందించిన సీనియార్టీ జాబితాలను తప్పులతడకగా రూపొందించారని సంబంధిత శాఖల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయులు నిప్పులు చెరుగుతున్నారు.*

*ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు కల్పించారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని ఎస్సీ గురుకులంలోని బదిలీలే నిలువెత్తు నిదర్శనంగా ఉదహరిస్తున్నారు.*

హైదరాబాద్, ఆగస్టు11 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో భిన్నమైన పరిస్థితి నెలకొన్నది. ఇక్కడి గురుకులంలో 5 నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన కొనసాగుతుండగా, 500-600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ఆ మేరకు గురుకుల సిబ్బందిని నియమించలేదు. గురుకులంలోని జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో గణితం తప్ప తెలుగు, ఇంగ్లిష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ సబ్జెక్టుల పోస్టులన్నీ ఖాళీగానే పెట్టారు. పీజీటీకి సంబంధించి తెలుగు, గణితం, సోషల్, హిందీ, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, ఫిజికల్ డైరెక్టర్, పీఈటీ, ఆర్ట్ టీచర్, సీనియర్ అసిస్టెంట్ మొత్తంగా 10 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టీజీటీకి సంబంధించి బయోసైన్స్, తెలుగు, ఇంగ్లిష్, హిందీ, సోషల్, ఫిజికల్ సైన్స్ › 2వ పేజీలో

## గురుకుల విద్యార్థికి విద్యుత్తు షాక్

- ములుగు జిల్లా కర్లపల్లి సంక్షేమ పాఠశాలలో ఘటన
- కిటికి చువ్వకు కరెంటు వైరు తాకి కిందపడిన విద్యార్థి
- ప్రాథమిక చికిత్స అనంతరం దవాఖానకు తరలింపు › 3

## రెచ్చిపోయిన పిచ్చికుక్కలు

- ఆర్మూర్ మండలం చేపూర్‌లో ఏడుగురిపై దాడి › 8
- దవాఖానలో చికిత్స.. ముగ్గురి పరిస్థితి విషమం



# బ్రాండ్ తెలంగాణను బలిపెట్టొద్దు

**ప్రభుత్వ పాలసీలు పెట్టుబడులను ఆకర్షించాలి**

**కాంగ్రెస్ సర్కారు స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టొద్దు**

**ఎంతో కష్టపడితే వచ్చిన 'అమరరాజా' రాష్ట్రాన్ని వీడుతామని ప్రకటించడం బాధాకరం**

**కేన్స్, కార్నింగ్ వేరే రాష్ట్రాలకు తరలిపోయినయ్**

**ఇదీ విపత్తు లాంటిదే.. కేటీఆర్ తీవ్ర ఆవేదన**

*కేన్స్ టెక్నాలజీ గుజరాత్‌కు, కార్నింగ్ సంస్థ చెన్నైకి తరలిపోయింది. ఇప్పుడు అమరరాజా కూడా వెళ్లిపోతానంటున్నది. అదే జరిగితే తెలంగాణ బ్రాండ్‌కు తీరని నష్టం జరుగుతుంది.*

***-బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్***

హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): బ్రాండ్ తెలంగాణను కాపాడాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండకపోతే రాష్ట్రం నుంచి వెళ్లిపోతామని అమరరాజా సంస్థ ప్రకటించినట్టుగా వార్తలు వస్తున్నాయని, అదే నిజమైతే అంతకన్నా దురదృష్టకరం మరోటి ఉండదని, ఇది విపత్తులాంటిదేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అర్థంకాక చాలాసంస్థలు రాష్ట్రాన్ని వీడుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే కేన్స్ టెక్నాలజీ తెలంగాణ నుంచి గుజరాత్‌కు, కార్నింగ్ సంస్థ తమ ప్లాంట్‌ను చెన్నైకి తరలించిందని ఉదహరించారు. తాజాగా › 3వ పేజీలో



సిద్దిపేట జిల్లా రంగనాయకసాగర్‌లోకి వస్తున్న గోదావరి జలాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

# కాళేశ్వరంపై కాంగ్రెస్‌ది విషప్రచారం!

**కాళేశ్వరం కూలితే రంగనాయకసాగర్‌కు నీళ్లెలా వచ్చాయో ప్రభుత్వం చెప్పాలి?**

**కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే గోబెల్స్ ప్రచారం**

**ఎనిమిదేసి ఎంపీ సీట్లు ఇచ్చిన తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ కలిసి తీవ్ర అన్యాయం**

**పింఛన్లు అందక అవ్వాతాతల అరిగోస**

**రంగనాయక సాగర్ సందర్శనలో హరీశ్**

సిద్దిపేట, ఆగస్టు 11: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కారు విషప్రచారం చేస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగిపోతే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందంటూ విష ప్రచారం చేశారని, మరి ఇప్పుడు కూలిన కాళేశ్వరం నుంచి రంగనాయకసాగర్‌కు నీళ్లు ఎట్లా వచ్చాయని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఆదివారం రంగనాయకసాగర్‌లోకి పంపింగ్ చేస్తున్న › 3వ పేజీలో

## సాగర్‌లో ఏపీ అధికారుల దౌర్జన్యం

- క్రస్ట్ గేట్ల వద్ద వాక్‌వే బ్రిడ్జి తాళం ధ్వంసం › 2
- తమ పరిధిలోనిదేనంటున్న ఆంధ్రా ఉద్యోగులు



## నేడు దేశవ్యాప్తంగా వైద్య సేవలు బంద్

- ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటన
- కోల్‌కతాలో డాక్టర్ హత్యపై జాతీయ స్థాయి నిరసన › 7
- దవాఖానల్లో వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్



## మణిపూర్‌లో మళ్లీ హింస

- రుసుము వసూళ్లపై ఆధిపత్యం కోసం కాల్పులు
- ఒకే వర్గానికి చెందిన నలుగురు మృతి › 7

## ఇంటర్ సెకండియర్‌లో ఇంగ్లిష్ ప్రాక్టికల్స్

- ఈ ఏడాది నుంచి అమలు
- 80 మార్కులకు థియరీ, 20 మార్కులకు ప్రాక్టికల్స్ › 10

## బిడ్డలను కాపాడబోయి..

- రైలు ఢీకొని తండ్రి, ఇద్దరు కూతుళ్ల దుర్మరణం
- గౌడవెల్లిస్టేషన్‌లో ప్రమాదం
- భార్య కళ్లెదుటే విషాదం › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 56

ఫారం వద్ద లైవ్ బర్డ్ కిలో 80 | డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 148

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 102 | స్కిన్‌లెస్ కిలో 168

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది




వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న వివిధ గ్రామాల రైతులు

# ఫార్మా కంపెనీలకు భూములియ్యం

## కొడంగల్ రైతుల ఆందోళన ఉధృతం

- ఐటీ, టెక్స్‌టైల్, ఈవీ పరిశ్రమలు తేవాలంటున్న రైతన్నలు › 3
- హకీంపేటలో భూబాధితుల ధర్నా.. తరలివచ్చిన అన్నదాతలు
- భూముల కోసం రేవంత్ కుటుంబం బెదిరిస్తున్నదంటూ ఆరోపణ
- కేటీఆర్‌ను కలిసి తమ పోరాటానికి మద్దతివ్వాలని రైతుల వినతి
- ప్రజా ప్రయోజనాలను కాంగ్రెస్ సర్కారు దెబ్బతీస్తే సహించం
- రైతుల పక్షాన పోరాడుతాం.. మాజీ ఎమ్మెల్యే పట్నం హెచ్చరిక

# భరోసా ఇచ్చేదెప్పుడు?

## అసెంబ్లీలో రైతుభరోసా ఊసెత్తని సర్కారు

- **సభలో చర్చ లేదు.. అభిప్రాయ సేకరణ లేదు**
- **నాలుగు సమావేశాల తర్వాత రాం రాం**
- **క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చేదెప్పుడు?**
- **పెట్టుబడి సాయం కోసం రైతుల ఎదురుచూపులు**
- **ఇప్పటికే సగం పూర్తయిన వానకాలం సీజన్**
- **అయినా రైతుభరోసాపై ఇప్పటికీ లేని స్పష్టత**
- **ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నదా?**



హైదరాబాద్, ఆగస్టు 11(నమస్తే తెలంగాణ): 'రైతు భరోసాపై మంత్రుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చించి, అందరి అభిప్రాయాలు తీసుకొని ఆ తర్వాత రైతులకు పెట్టుబడి సాయం అందిస్తాం..' ఇది పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు చెప్పిన మాట. ఇప్పటివరకు మంత్రుల కమిటీ నివేదిక ఇచ్చిందీ లేదు.. అసెంబ్లీలో చర్చించిందీ లేదు. రైతుల అభిప్రాయాల సేకరణ పేరిట హడావుడిగా నాలుగు సమావేశాలు నిర్వహించిన కమిటీ ఆ తర్వాత ఆ ప్రక్రియకు రాం రాం చెప్పింది. రైతుభరోసా ఎప్పుడిస్తారు? ఎవరికి ఇస్తారు? అనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. ఇప్పటికే వానకాలం సాగు సగం పూర్తయింది. రైతులేమో పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. రైతులు, రైతు సంఘాల అభిప్రాయాలు సేకరించి రైతుభరోసా విధి విధానాలను రూపొందించేందుకు జూలై 2న ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేసింది. కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు ఉన్నారు. కమిటీ రైతుల అభిప్రాయాలు సేకరించి 15 రోజుల్లో › 2వ పేజీలో



ట్రయల్ రన్‌లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు రెండో పంపుహౌస్ నుంచి ఉరకలేస్తూ ఉప్పొంగిన గోదావరి జలాలు

# సీతారామ ట్రయల్ సక్సెస్

## రెండో పంప్‌హౌస్ నుంచి ఉప్పొంగిన జలాలు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా కోసం కేసీఆర్ జలసంకల్పం.. ప్రారంభానికి సిద్ధమైన ప్రాజెక్టు**

**రెండేండ్లలో పూర్తిస్థాయిలో సాగునీళ్లిస్తాం.. మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ ములకలపల్లి/ వైరా టౌన్, ఆగస్టు 11: ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించాలన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం నెరవేరబోతున్నది. ఈ జిల్లాకు సాగునీళ్లు అందించే సీతారామ ప్రాజెక్టు ట్రయల్‌రన్ విజయవంతమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలిసి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం సమీపంలోని వీకే రామవరం వద్ద సీతారామ ప్రాజెక్టు రెండో పంపుహౌస్ ట్రయల్ రన్‌ను స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. అనంతరం కమలాపురం వద్ద నిర్మిస్తున్న మూడో పంపుహౌస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి › 2వ పేజీలో

# కొట్టుకుపోయిన తుంగభద్ర గేటు

- 19వ గేటు చైన్ లింక్ తెగిపోవడమే కారణం
- గేట్లు ఎత్తి భారీగా దిగువకు నీటి విడుదల
- కర్ణాటకలోని కొప్పల్ జిల్లాకు హెచ్చరికలు
- ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా అప్రమత్తం
- 70 ఏండ్ల డ్యామ్ చరిత్రలో ఇదే ప్రథమం



*కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోవడంతో ఒత్తిడి తగ్గించేందుకు మరో ఏడు గేట్లు తెరిచి నీటిని కిందికి వదులుతున్నారు. 65 టీఎంసీల నీటిని వదిలితే తప్ప మరమ్మతు సాధ్యం కాదని అధికారులు చెప్తున్నారు.* › 2



# ఒక్కో వైన్స్‌కు అదనపు టార్గెట్ 50 లక్షలు!

- టార్గెట్లు రీచ్ అయ్యాయా? అంటూ ఫోన్లు
- షాపు యజమానులపై అధికారుల ఒత్తిడి
- తలలు పట్టుకుంటున్న మద్యం వ్యాపారులు
- నెలకు రూ.3 వేల కోట్లకుపైనే అమ్మకాలు
- అయినా టార్గెట్లు విధిస్తూ వేధింపులు

హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో మద్యం దుకాణదారులు కొత్త ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలాఖరు వస్తున్నదంటే చాలు 'టార్గెట్లు రీచ్ అయ్యారా?' అంటూ వస్తున్న ఫోన్లతో తలలు పట్టుకుంటున్నారు. ఎక్సైజ్‌శాఖ 'అదనపు ఒత్తిడి'ని భరించడం తమ వల్ల కాందంటూ గగ్గోలు పెడుతున్నారు. ఒక్కో షాపు అదనంగా రూ. 20 లక్షల నుంచి రూ. 50 లక్షల మద్యం అదనంగా కొనుగోలు చేసి అమ్మాలంటూ కొందరు అధికారులు ఫోన్లు చేసి మరీ ఒత్తిడి తీసుకొస్తున్నట్టు తెలిసింది. ప్రభుత్వ పెద్దల › 2వ పేజీలో

# హిండెన్‌బర్గ్ ఆరోపణలపై జేపీసీ వేయాలి

**స్కామ్‌ను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలి**

**సెబీ చైర్‌పర్సన్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణలపై ప్రతిపక్షాల డిమాండ్**

**ఆరోపణలను ఖండించిన సెబీచీఫ్ మాధవి, అదానీ గ్రూప్**



న్యూఢిల్లీ/ముంబై, ఆగస్టు 11: అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ శనివారం విడుదల చేసిన డాక్యుమెంట్‌పై మరోసారి దేశంలో రాజకీయ దుమారం రేగింది. అదానీ గ్రూపు కంపెనీల్లో భారత స్టాక్ మార్కెట్ల నియంత్రణ మండలి సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌కు, ఆమె భర్తకు రహస్య వాటాలు ఉన్నాయని చేసిన ఆరోపణలు సంచలనంగా › 7వ పేజీలో